కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే, నాయకులు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, నాయకులు

నార్నూర్, మార్చి 14 : ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, నార్నూర్ మండల నాయకులు గురువారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుపై కేసీఆర్ దిశానిర్దేశం చేసి, నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పినట్లు తెలిపారు. ఇక్కడ నార్నూర్ సహకార సంఘం చైర్మన్ సురేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్, మాజీ సర్పంచ్ రూప్‌దేవ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసీం ఉన్నారు.

చెక్‌పోస్టు వద్ద ముమ్మర తనిఖీలు

చెక్‌పోస్టు వద్ద సూచనలు చేస్తున్న సీఐ రమేశ్

బోథ్, మార్చి 14 : బోథ్ మండలం ఘన్‌పూర్ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద గురువారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. ఎస్పీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బోథ్ సీఐ రమేశ్, ఎస్ఐ రాము ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని పరిశీలించిన తర్వాత అనుమతించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్ సీఐకి సన్మానం

పార్డి(బీ) రాయిసెంటర్ సార్‌మేడీ తొడసం లక్ష్మణ్, ఐటీడీఏ మాజీ పాలకవర్గ సభ్యుడు మెస్రం భూమన్న గురువారం బోథ్ సీఐ రమేశ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఏమైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా మాంసం విక్రయాలు..?

నార్నూర్ సంతలో వ్యాపారస్తుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

కుళ్లిన మాంసం

నార్నూర్, మార్చి 14 : నార్నూర్, గాదిగూడ మండలాల్లో కుళ్లిన మాంసాన్ని విక్రయిస్తూ గిరిజనుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు కొందరు వ్యాపారస్తులు. మండల కేంద్రంలోని వారసంతలో కుళ్లిన మాంసాన్ని విక్రయిస్తున్నట్లు సమాచారంతో అక్కడి వెళ్లి వ్యాపారస్తుడిని నిలదీశారు. ఈ సందర్భంగా పెసా చట్టం కోఆర్డినేటర్ రాథోడ్ సికిందర్ మాట్లాడుతూ నాణ్యమైన మాంసాన్ని విక్రయించాలని ఎన్నిసార్లు చెప్పిన వినడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన మాంసం అమ్మితేనే దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఆరోగ్యమైన మేకలు వధించి విక్రయించేలా చూడాలని మాంసం ప్రియులు కోరుతున్నారు.

పనుల్లో నాణ్యతను పాటించాలి



సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న పీఆర్ డీఈ పవార్ రమేశ్

ఇంద్రవెల్లి, మార్చి14: మండలంలోని ఆయా గ్రామాల్లో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలని పీఆర్ డీఈ పవార్ రమేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రవెల్లి మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ కృషితో రూ.2కోట్ల35లక్షలతో సీసీ రోడ్లు మంజూరు చేశామన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో రూ.5లక్షల నుంచి 10లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, మాజీ మండలాధ్యక్షుడు సోమోరే నాగోరావ్, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు మసూద్, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిమ్స్ కార్మికుల సమ్మె

రిమ్స్ ప్రధాన గేటు ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులు

ఎదులాపురం, మార్చి 14 : రిమ్స్ ఎదుట తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు చేపడుతున్న సమ్మె గురువారంతో ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్ట్‌కు ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం కార్మికులకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంటాల రాములు, రిమ్స్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాసీం, అధ్యక్షురాలు సంగీత, సీనియర్ నాయకులు లస్మక్క, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కార్ల్‌మార్క్స్‌వర్ధంతి

ఎదులాపురం, మార్చి 14 : కార్మిక వర్గ విముక్తి ప్రధాత కార్ల్‌మార్క్స్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో కార్ల్‌మార్క్స్ 141వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు మంజుల, గంగన్న, ఆత్రం కిష్టన్న, సీఐటీయూ నాయకులు అగ్గిమల్ల స్వామి, పొచ్చన్న, రమాకాంత్, రమేశ్, దేవీదాస్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

బీడు భూమిని తలపిస్తున్న పల్లె ప్రకృతి వనం

పాలవాగులో ఎండిపోయిన పల్లె ప్రకృతి వనం

ఎండుతున్న ప్రకృతి వనాలు

సిరికొండ, ధర్మసాగర్(టీ), పాలవాగు ఆయా గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల్లో లక్షలు వెచ్చించి మొక్కలు నాటారు. కానీ వాటి సంరక్షణ బాధ్యతను మరవడంతో మొక్కలు ఎండిపోవడంతో పాటు బీడు భూములను తలపిస్తున్నాయి. మొక్కలు దెబ్బతినకుండా కంచెలు, బోర్డు ఏర్పాటు చేశారు తప్ప సంరక్షించడానికి నీరు పోయడం లేదు. కనీసం ఎండిపోయిన స్థానంలో కొత్త మొక్కలు నాటకపోవడంతో ప్రకృతి వనాలు కనుమరుగైపోతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు మొక్కలు ఎండిపోకుండా చూడాలని కోరుతున్నారు.

-ఇచ్చోడ, మార్చి 14

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

భూమి పూజ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి

బోథ్, మార్చి 14 : మండలంలోని కేశవ్‌గూడ, జైతుగూడలో గురువారం సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇస్రు పటేల్, నాయకులు కోవ లక్ష్మణ్, కిషన్, కాశీరాం, గాజుల పోతన్న, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి జాతర ప్రారంభం

ఇచ్చోడ, మార్చి 14 : సిరిచెల్మ గ్రామంలోని పురాతన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం జాతర ప్రారంభమైంది. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ జాతర ఈ నెల 21వ తేదీన తెల్లవారుజామున ముగిస్తున్నదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతర ముగింపునకు ఒక రోజు ముందు తెల్లవారుజామున ఆలయ ఆవరణలో అగ్నిగుండ ప్రవేశం చేయనున్నారు.

జాతరకు తరలివచ్చిన భక్తులు

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

జైనథ్(బేల), మార్చి 14 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం బేల మండలం దేహగాం-మణియార్ గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వాగుపై రూ.7 కోట్ల 10 లక్షలతో చేపడుతున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆర్అండ్ బీ అధికారులు, బీజేపీ నాయకులతో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేల మండలంలోని కాప్సి నుంచి మెయిన్ రోడ్డు విస్తరణ కోసం రూ.60 కోట్లు అవసరం ఉండగా మొదటి విడుతగా రూ.25 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ప్రజా రవాణా వ్యవస్థ ఏర్పాటుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ సురేశ్, యువ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ రూపేశ్ రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు దత్త నిఖం, మురళీధర్ ఠాక్రే, బీఆర్ఎస్ నాయకులు తేజ్‌రావ్ పాల్గొన్నారు.



బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

రిమ్స్‌లో కిడ్నీ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ తానాజీ

ఎదులాపురం, మార్చి 13 : రిమ్స్‌లోని డయాలసిస్ కేంద్రంలో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిమ్స్‌లో డయాలసిస్ బాధితులకు ఉచిత వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. డయాలసిస్ బాధితులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డయాలసిస్ సెంటర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ తానాజీ, డయాలసిస్ ఇన్‌చార్జి ప్రేమ్‌దాస్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ఐటీడీఏ పీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఉట్నూర్, మార్చి 14: మండల కేంద్రంలోని 42/43 సర్వే నంబర్‌లో ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏజెన్సీ ఆదివాసీ యూత్ ఫోరం గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు నిరంజన్ గురువారం ఐటీడీఏ కార్యాలయంలో పీవో ఖుష్బూగుప్తాను కలిసి విన్నవించారు. ఈ భూమిలో అందరూ పేదలు ఉన్నందున ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. గతంలో అధికారులు కూడ సర్వే చేసినట్లు గుర్తు చేశారు. ఇక్కడ నాయకులు సుదర్శన్, కాశీరాం, నర్సింగ్, జాదవ్ తుకారాం ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఉట్నూర్ రూరల్, మార్చి 14: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆర్ఆర్ఆర్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ జాదవ్ రాజేశ్ అన్నారు. గురువారం లక్కారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆశన్న, అల కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేస్తున్న జాదవ్ రాజేశ్

విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

ఎదులాపురం, మార్చి 14 : పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు ఒత్తిడిని జయించాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ కొలాం ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరావు, సిబ్బంది సురేందర్, మధుకర్, పొగాకు నియంత్రణ విభాగం సోషల్ వర్కర్ చిరంజీవి పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు సర్వే

నార్నూర్‌లో సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

నార్నూర్, మార్చి 14 : మండల కేంద్రంలోని విజయ్‌నగర్ కాలనీలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి చౌహాన్ చరణ్‌దాస్ మాట్లాడుతూ శరీరంపై పాలిపోయిన రాగిరంగు గల మొద్దుబారిన మచ్చలు ఉన్నట్లయితే కుష్టుగా అనుమానించి వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఈశ్వర్, ఆశ కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

అటవీ శాఖ సిబ్బందికి వైద్య పరీక్షలు

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఇచ్చోడ, మార్చి 14: మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో ఆదిలాబాద్‌లోని శ్రీ కృష్ణ హాస్పిటల్, క్రిటికల్ కేర్, మెటర్నిటీ, న్యూరో, సర్జికల్ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు అటవీ శాఖ సిబ్బందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి ప్రశాంత్ బాజీరావ్ పటేల్, ఎఫ్ఆర్‌వో గణేశ్, సిరిచెల్మ, సిరికొండ, వాయిపేట్ డిప్యూటీ ఆర్‌వోలు అమర్‌సింగ్, గీరయ్య, ఎండీ మంజూర్ పాషా, డాక్టర్ ఆడె కృష్ణ, అటవీ శాఖ బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

పబ్లిక్ స్కూల్‌కు గిరిజన విద్యార్థుల ఎంపిక

ఉట్నూర్, మార్చి 14 : హైదరాబాద్‌లోని బేగంపేట్, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటో తరగతి ప్రవేశానికి గిరిజన విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పాఠశాలలో లక్కీడ్రా ద్వారా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యనందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో సిడాం అన్వేషిత, సెడ్మాకి సహస్ర, రాథోడ్ ఉన్నతి, కుమ్ర అవినాశ్, కొడప తేజ, సూర్యభాన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికలు తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించామని తెలిపారు.

నేటి నుంచి గాలికుంటు నివారణ టీకాలు

ఇచ్చోడ, మార్చి 14 : మండల ప్రాథమిక పశు వైద్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి అవులు, బర్రెలు, ఎడ్లకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి గోవింద్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం 15 రోజుల పాటు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రైతులు, పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

బోథ్, మార్చి 14 : ఘన్పూర్ గ్రామంలో జగదాంబ దేవి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడానికి ఆలయాలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో రాథోడ్ నారాయణ నాయక్, భగవాన్‌దాస్ పటేల్, ఇందల్ పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలు చెల్లించాలి

జైనథ్, మార్చి 14: తెలంగాణ గ్రామీణ బ్యాంకు కరంజి శాఖ ద్వారా మహిళలు తీసుకున్న రుణాలు చెల్లించాలని బ్రాంచ్ మేనేజర్ సతీశ్ దేశ్ పాండే సూచించారు. గురువారం బ్యాంకు పరిధిలోని వీవోఏలతో సీబీఆర్ఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలు నెలనెల చెల్లించి వడ్డీ లేని రుణాలు పొందాలన్నారు. మహిళా సంఘాలు నెలనెల పొదుపు, పుస్తక నిర్వహణ చేసుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రుణమేళా కోసం 11 సంఘాలకు రూ.68,05,000 డాక్యుమెంట్లు అందజేశారు. సమావేశంలో ఏపీఎం భగవాండ్లు, ఫీల్డ్ ఆఫీసర్ సుమన్ రెడ్డి, సీసీ గంగారాం, వీవోఏలు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌కు విద్యార్థిని ఎంపిక

బైరి సహస్ర

బోథ్, మార్చి 14 : బోథ్‌లోని నాగభూషణం మెమోరియల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బైరి సహస్ర సైనిక్ స్కూల్‌కు ఎంపికైంది. ఇటీవల దేశవ్యాప్తంగా ఆరో తరగతిలో ప్రవేశం కోసం ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్-2024 నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను గురువారం ప్రకటించారు. సహస్ర 300కు గాను 224 మార్కులు తెచ్చుకుంది. ఆల్ ఇండియా స్థాయిలో 16832 ర్యాంకు సాధించింది. విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు కిశోర్ కుమార్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

విద్యార్థులకు పరీక్షలపై మోటివేషన్

ఇచ్చోడ, మార్చి 14 : ఇచ్చోడలోని కేజీబీవీలో టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఒత్తిడి లేకుండా పరీక్ష ఎలా రాయాలో వివరించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విఠల్, శ్యాంసుందర్, ఉపాధ్యక్షుడు జ్ఞానోబా, సీనియర్ నాయకులు బాపురావ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పూలాజీబాబా చూపిన మార్గంలో నడవాలి

ఇంద్రవెల్లి, మార్చి 14: సమాజంలోని ప్రతి ఒక్కరూ పూలాజీబాబా సూచించిన ఆధ్మాత్మిక మార్గంలో నడుచుకోవాలని ఆంధ్ ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాకురే రాందాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పూలాజీ బాబా ధ్యాన మందిరం 18వ వార్షికోత్సవ సత్సంగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పూజలు చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథపూజ చేసి ధ్యానదారణ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పూలాజీ బాబా చిత్రపటానికి పూజలు చేసి దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆంధ్ ఆదివాసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ముకాడే విష్ణు, జిల్లా ప్రధానకార్యదర్శి మారుతి, కమిటీ సభ్యులు జవాదే వామన్, మాధవ్, పవన్, గజానంద్, తిరుపతి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఇంద్రవెల్లి, మార్చి 14: ఏకలవ్య పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏకలవ్య గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కాంబ్లే అనిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఏకలవ్య గురుకల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలు ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యాలయాల సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని, https://tserms.telangana.govt.in వెబ్‌సైట్‌లో ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

మామిడిగూడ హాస్టల్‌లో వైద్య శిబిరం

ఆదిలాబాద్ రూరల్, మార్చి 14 : ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మామిడిగూడ బాలికల హాస్టల్‌లో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. హాస్టల్‌లోని 43 మంది పిల్లలను పరీక్షించి, సీజనల్ వ్యాధులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో అంకోలి వైద్య సిబ్బంది బొమ్మెత సుభాష్, పవార్ ప్రేమ్‌సింగ్, ఇందుబాయి, రుక్మిణిబాయి, ఇన్‌చార్జి హెచ్ఎం సుగుణ, హాస్టల్ ఏఎన్ఎం కామేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెరుగైన విద్య

ఉట్నూర్ రూరల్, మార్చి 14 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెరుగైన విద్య బోధిస్తున్నామని ప్రిన్సిపాల్ స్వామి అన్నారు. గురువారం పలు జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరాలని సూచించారు. ఈ సందర్భంగా కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సంగీత, రవికిరణ్, శ్రావణి, రవీందర్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, రాజశేఖర్, తిరుపతి, కిషన్, నవీన్, ప్రవీణ్, శంకర్, దేవన్న, సుధాకర్, రాజు, చరణ్, నారాయణ, దినేశ్, స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఆదిలాబాద్ రూరల్, మార్చి 14 : ఇంటర్ పూర్తయిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ఆదిలాబాద్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జలగం అనిత సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాల వద్ద ఇంటర్మీడియట్ విద్యార్థులకు డిగ్రీ ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ కళాశాలలో కల్పిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ప్రైవేట్‌కు ధీటుగా నాణ్యమైన విద్య, సేవలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.